మీ ప్రతిభను గుర్తించి ఇచ్చిన పతకాల గురించి వ్రాయండి.

నేను టి.కే. ఎస్ లో నిర్వహించిన పిల్లల పోటీలో పాల్గొన్నాను. నా 'ప్రతిభను' గుర్తించి నాకెన్నో పతకాలు ఇచ్చారు. పోటిలో నాకు టి.కే. ఎస్ [తెలుగు కళా సమితి] ద్వారా రెండు కప్పులు మరియు పది సర్టిఫికేట్లు కూడా వచ్చాయి. నేను పద్యాలు - వేమన, సుమతి, కృష్ణ, భాస్కర శతకాలు కూడా నేర్చుకున్నాను. నేను మా పాఠశాలలో నిర్వహించిన 'క్విజ్' కాంపిటీషన్లలో పాల్గొని ఒక కప్పు గెలుచుకున్నాను.
నాకు 'చిన్మయానంద మిషన్' ద్వారా నిర్వహించబడిన గీతా చాంటింగ్ లో పాల్గొని రెండు షీల్డ్ లను గెలుచుకున్నాను.
చాలా రోజుల క్రితం టింకిల్ లో వచ్చిన పోటీలో పాల్గొని మన ప్రెసిడెంట్ 'అబ్దుల్ కలామ్' నుంచి ఒక గ్రీటింగ్ కార్డును కూడా అందుకున్నాను. ఆయన సంతకం పెట్టి ఆయన వ్రాసిన ఒక లేఖ వచ్చినది. నాకు కరాటేలో 'ఫైటింగ్ టూర్నమెంట్'లో ప్రథమ స్థానం వచ్చింది. నాకు 'కరాటే'లో వచ్చిన పతకాలు అన్నిటికన్నా ఎక్కువ. నాకు కరాటే లో 20 సర్టిఫికెట్లు వచ్చాయి

నాకు వీటిని గెలుచుకున్నప్పుడు చాలా ఆనందంగా ఉండేది. ఇంకా నా జీవితం లో ఎన్నో పతకాలు గెలుచుకోవాలని అనుకుంటున్నాను.

- సుభాష్
VIII C
కువైత్